



వర్క్‌షాపును పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్త

పుస్తకాల వర్క్‌షాపును పరిశీలించిన పీవో

ఉట్నూర్, మార్చి 22: మండల కేంద్రంలోని పీఎంఆర్సీ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తకాల వర్క్‌షాప్‌ను శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త పరిశీలించారు. బాల సాహిత్యాన్ని తెలుగుభాష నుంచి గోండి, కోలామి భాషలోకి అనువాదం చేస్తున్న వర్క్‌షాపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కోసం వారివారి మాతృభాషలో అనువాదం చేసి రాయడం మంచి ప్రక్రియ అని అన్నారు. గోండి కోలామి పిల్లలు తమ భాషలో చదువుకోవడానికి ఆసక్తి చూయిస్తారన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక ఆపతశాలలో ఈ పుస్తకాల ద్వారా విద్యార్థులు నేర్చుకోవడానికి ప్రవేశ పెడతామన్నారు. ఇందులో డీడీ దిలీప్‌కుమార్, బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ప్రవీణ్, సాయి హర్ష, అజిత్, దేవరావు, మోతిరామ్, తదితరులు పాల్గొన్నారు.

ముందుకు పడని.. అడుగు!



● బీజేపీ కార్యాలయ నిర్మాణానికి పరిశీలించిన స్థలం

- జిల్లాకేంద్రంలో కలగానే బీజేపీ కార్యాలయం ఏర్పాటు
- నాలుగేళ్ల క్రితం జిల్లా కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ
- జడ్పీ స్థలం కేటాయింపుపై వివాదం.. నిలిచిపోయిన పనులు
- ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో ఆశలు
- పార్టీ అధికారంలో లేక అనుమతులపై మళ్లీ అనుమానాలు

ఆదిలాబాద్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయ నిర్మాణం కలగానే మారింది. భవన నిర్మాణానికి భూమిపూజ చేసి నాలుగేళ్లు గడుస్తున్నా.. అడుగు ముందుకు పడినట్లు కనిపించడం లేదు. గతంలో రాజకీయ పరమైన అడ్డంకులు ఏర్పడడంతో అర్థాంతరంగానే నిలిచి పోయింది. 2019 ఎన్నికల్లో పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీకి జిల్లాలో పార్టీ కార్యాలయమే లేకుండా పోయింది. గత కొన్నేళ్లుగా అద్దె భవనంలోనే పార్టీ కార్యాలయం కొనసాగుతూ వస్తుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత అద్దె భవనం కూడా అందుబాటులో లేకపోవడంతో పార్టీ సమావేశాలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ప్రస్తుతం అధికారిక, పార్టీ కార్యక్రమాలు, పలు సమావేశాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచే కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్ జడ్పీ క్వార్టర్స్‌కు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 348లోని రెండు ఎకరాల 37 గుంటల స్థలంలో 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని గత ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. 2020 ఆగస్టు 10న బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో వర్చువల్ పద్ధతిలో భూమిపూజ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండానే బీజేపీ నేతలు పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేయడంపై గత ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొందరు బీఆర్ఎస్ నేతలు కార్యాలయ నిర్మాణానికి అనుమతులు రాకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా వినిపించాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన జిల్లా అధికారులు పార్టీ కార్యాలయ నిర్మాణం పనులను అడ్డుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా నో చెప్పడం తో పార్టీ కార్యాలయ నిర్మాణానికి పునాదులు వేయకుండానే వదిలేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మళ్లీ పార్టీ కార్యాలయ నిర్మాణం తెరపైకి వస్తుంది. పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు రావడం అంత సులువైనా పనేమీ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.





● కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన శిలాఫలకం

చక్రం తిప్పిన బీఆర్ఎస్

గతంలో బీజేపీ పార్టీ కార్యాలయ నిర్మాణంపై వివాదం తలెత్తడంతో బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా ఫిర్యాదులు చేసుకున్నారు. అయినా ఫలితం లేకుండా పోయింది. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు అడ్డుపడడంతో అధికారులు కూడా చేసేది ఏమీ లేక చేతులెత్తేశారు. దీంతో పార్టీ కార్యాలయ నిర్మాణం అర్థాంతరంగానే నిలిచిపోయింది. జడ్పీ అనుమతులు లేనిదే స్థల కేటాయింపు చేయరాదంటూ అప్పట్లో అధికారులు అడ్డు చెప్పారు. అయితే ఈ స్థలం పూర్తిగా రెవెన్యూ శాఖ పరిధిలోనిదేనని బీజేపీ నేతలు చెబుతున్నారు. అసలు నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన ఏ రాజకీయ పార్టీకైనా కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. కానీ అనుమతులు లేవన్న కారణంగా అడ్డంకులు ఏర్పడ్డాయి. జిల్లాకు చెందిన కొందరు బీఆర్ఎస్ ముఖ్యనేతలు గత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంతో అనుమతులు రాకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఉద్దేశపూర్వకంగానే దరఖాస్తును పెండింగ్‌లో పెట్టించారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కాలక్రమంగా బీఆర్ఎస్ అధికారానికి దూరం కావడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మళ్లీ బీజేపీ పార్టీ కార్యాలయ నిర్మాణంపై నీలినీడలే కనిపిస్తున్నాయి. జడ్పీ స్థలంలో కాకుండా ఇతర చోట పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తే అంతగా ఇబ్బందులు ఉండవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పుడైనా మోక్షం కలిగేనా?

ఆదిలాబాద్‌లో బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పుడైనా పార్టీ కార్యాలయ నిర్మాణానికి పునాదులు పడతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేతో పాటు జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ కూడా బీజేపీ పార్టీలోనే చేరిపోయారు. దీంతో స్థల కేటాయింపునకు జడ్పీ తీర్మానానికి పరిస్థితులు అనుకూలంగా మారాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ పార్టీ అధికారంలో లేకపోవడంతో సందేహాలు లేకపోలేదు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అనుమతులు రావడం కష్టమేనన్న టాక్ వినిపిస్తోంది. గతంలోనే పార్టీ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా.. స్థల సేకరణ పూర్తికాక పోవడంతో ప్రయోజనమే లేకుండా పోయింది. ఇకనైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తే కార్యాలయం నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ కార్యాలయం లేకపోవడంతో పలు సమావేశాలను ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలోనే నిర్వహించుకోవాల్సి వస్తుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

వీఆర్ఎస్ పెట్టుకున్న ఐటీడీఏ ఏపీవో



ఆత్రం భాస్కర్

ఉట్నూర్, మార్చి 22: ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న ఉట్నూర్ ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ వలంటరీ రిటైర్మెంట్ సర్వీస్(వీఆర్ఎస్)కు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఆయన వీఆర్ఎస్ దరఖాస్తులను గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కు పంపించడం జరిగిందని అక్కడి నుంచి ఆమోదం రావాల్సి ఉందని తెలిపారు. ఏదిఏమైనా గత మూడు దశాబ్దాలకు పైగా గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ ఇటీవల ఏపీవో పీవీటీజీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆత్రం భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కండువాను సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కప్పుకున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి ఉట్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఆత్రం సుగుణ సైతం తన రాజీనామాను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్ఠానం ఇంకా ఎవరిని ప్రకటించకపోవడంతో ఇరువురు మధ్య భారీ పోటీ నెలకొందని తెలుస్తుంది. దీనికి తోడు ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌తో పాటు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ఉన్నారని తెలుస్తుంది.



ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు : ఎస్పీ

నేరడిగొండ, మార్చి 22: ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దని ప్రజలకు సేవ చేసే నాయకున్ని తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండల కేంద్రంలో గల పుర వీధుల గుండా సీఆర్‌పీఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ గౌస్‌ఆలం మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ఎస్సై శ్రీకాంత్, పోలీసులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి సభకు కరెంట్ అంతరాయం కలగలేదు : జేఆర్ చౌహాన్

ఆదిలాబాద్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గత రెండు రోజుల క్రితం తలమడుగు మండలంలో నిర్వహించిన కేంద్ర మంత్రి అర్జున్‌ముండా సభకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగలేదని జిల్లా అధికారి జేహెర్‌చౌహాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని పత్రికల్లో అవాస్తవమైన వార్తలు రావడం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాలతోనే ట్రిప్ కావడంతో కేవలం ఆరు నిమిషాలు మాత్రమే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. కానీ అరగంటకు పైగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వార్తలు రావడం సమంజసం కాదన్నారు. నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ, గృహ అవసరాలకు సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేస్తున్నామన్నారు. అభ్యంతరాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు.

రంజాన్ వేళలు

శనివారం	ఆదివారం
ఇఫ్తార్	సహర్
సా.6.34	ఉ.4.55



ఉపవాసికి దీక్ష (ఇఫ్తార్) విరమణ చేయించిన వారికి సైతం.. ఉపవాసికి లభించినంత పుణ్యం లభిస్తుంది.

సంక్షిప్త సమాచారం

14 వరకు ఓటరు నమోదు

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 22: నూతన ఓటర్లుగా నమోదుకు వచ్చేనెల 14 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నందున జిల్లాలో 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజార్షిషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతీఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేయాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ఓటరు జాబితాలో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని, లేనిపక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. యాప్ ద్వారా గాని, ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు, ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

'వైద్య వృత్తిలో ఓపిక అవసరం'

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 22: వైద్య వృత్తిలో ఓపిక చాలా అవసరమని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్‌రాథోడ్ అన్నారు. నూతనంగా నియమితులైన ఎంఎల్‌హెచ్‌పీలకు శుక్రవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వారి విధులను తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో పాల్గొని ఏ విధంగా విధులు నిర్వహించాలో వివరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌దవో మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఓపిక ఉండాలని, బాధలతో వచ్చే రోగులకు ధైర్యం చెప్పాలన్నారు. నూతనంగా నియమితులైన ఎంఎల్‌హెచ్‌పీలు వారికి కేటాయించిన గ్రామాల్లో పెద్దలతో సమావేశం నిర్వహించి వారి సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. చేసే పనితో పాటు వాటి రికార్డులను నమోదు చేయాలని సూచించారు. ఇందులో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి అనిల్, తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, మార్చి 22: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25గాను 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల, కళాశాల బోథ్ ప్రిన్సిపాల్ సువర్ణలత తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 23న దరఖాస్తు చేయటానికి చివరి తేదీ అని, త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నేరడిగొండ, మార్చి 22: ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రాజ్‌వీర్ శుక్రవారం మండలంలోని బుగ్గారం, నేరడిగొండ గ్రామాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. పనుల, కూలీల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. అలాగే పనికి తగ్గ కూలి అందేలా చూడాలని, ప్రతీఒక్కరికి పనులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎలు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

పిల్లల్లో రక్తహీనతపై శ్రద్ధ చూపాలి

● బెల్సారీ రాంపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాజార్షిషా ● తాంసి మండలంలో పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ



బెల్సారి రాంపూర్ అంగన్‌వాడీలో పిల్లలకు బిస్కెట్‌లు ఇస్తున్న కలెక్టర్



తాంసి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తూ..

భీంపూర్, మార్చి 22: అంగన్‌వాడీలలో ప్రధానంగా పిల్లల్లో రక్తహీనతపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షిషా సూచించారు. శుక్రవారం కలెక్టర్ మండలంలోని బెల్సారీ రాంపూర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గ్రామం బయట ఉన్న టీడబ్ల్యూటీ పోలింగ్ స్టేషన్‌ను గ్రామంలో ఉన్న మండల పరిషత్ పాఠశాలకు మారుస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆ తర్వాత స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహారం సరిగ్గా అందుతుందా? లేదా? అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల పాటలు విని కలెక్టర్ పిల్లలకు బిస్కెట్‌లు అందించారు. అంగన్‌వాడీ రికార్డులు పరిశీలించారు. గిరిజన ప్రాంతాలలో పిల్లలకు రక్త హీనత నివారణపై స్థానిక సిబ్బంది మరింతగా అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీలో బాలామృతం లాంటి పాకెట్స్‌లను పరిశీలించారు.

● **కళాకారుడి ఇంటికి వెళ్లిన కలెక్టర్**

స్థానిక ఎంపీపీ కుడమేత రత్నప్రభ ఈ గ్రామంలో మంచి ఇత్తడి కళాకారుడు ఉన్నాడని కలెక్టర్‌కు చెప్పారు. వెంటనే కలెక్టర్ కళాకారుడు ఇంద్రజిత్ ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆయన ఇత్తడితో తయారు చేసిన పక్షులు, జంతువులు, గిరిజన వాయిద్య బొమ్మలను చూసి కలెక్టర్ ముచ్చట పడ్డారు. విశ్వకర్మ పథకం కింద ఆయన దరఖాస్తు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి సాయిని ఆదేశించారు. అలాగే, ఎన్నికల్లో అందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో తహసీల్దార్ సత్యనారాయణరావు, ఎంపీడీవో గోపాల కృష్ణ, ఎంపీవో సమీర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, హెచ్ఎం బక్కి వెంకటేష్ యాదవ్, గ్రామ పెద్దలు శంకర్, రుక్మారెడ్డి, సీడం కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

● **'తాంసిలో పోలింగ్ కేంద్రాల మార్పు'**

తాంసి రూరల్: తాంసి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజార్షిషా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలను మార్పు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41, 42వ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మార్పులు చేయడం జరిగిందని, గత ఎన్నికలలో సరైన ర్యాంప్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేకపోవడంతో వీటిని మార్చడం జరుగుతుందని అన్నారు. తాంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కచ్చితంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిష్టర్లు, పిల్లలకు, తల్లులకు అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.



ఖోడద్‌లో సర్వేను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు



పొన్నారిలో సర్వే వివరాలను తెలుసుకుంటూ..

కుష్ఠు గుర్తింపులో ప్రతీ ఒక్కరిని పరిశీలించాలి

● రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ ప్రదీప్‌కుమార్ ● తలమడుగు, తాంసి మండలాల్లో ఇంటింటా కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వే పరిశీలన

తలమడుగు, మార్చి 22: కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా ఈనెల 11 నుంచి నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ ప్రదీప్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని ఖోడద్, సుంకిడి గ్రామాలలో ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఆశా కార్యకర్తలు అందరినీ పరీక్షించాలని ఆదేశించారు. అనుమానితుల వివరాలు నమోదు చేసుకుని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. అనంతరం తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు రోగులను గుర్తించేందుకు ఇంటింటా సర్వేను 14 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2027 వరకు భారతదేశాన్ని కుష్ఠు రహిత దేశంగా చేసేందుకు నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమానికి వైద్య సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించు కున్నప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ గజానన్, వైద్యాధికారులు డాక్టర్ హారీష్‌డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్‌రావు, మధుసూదన్‌రావు, హెచ్ఈవో చిన్నన్న, వైద్య సిబ్బంది లక్ష్మి, నిర్మల, శకుంతల, కృప, తదితరులు పాల్గొన్నారు.

తాంసి రూరల్: కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా ఈనెల 11 నుంచి నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. తాంసి మండలంలోని పొన్నారి, హస్నాపూర్ గ్రామాలలో ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఏ

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinepolis సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	పుష్ప 70ఎంఎం - కాటెదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాజ్మహల్ 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	
PVR గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాజ్మహల్ 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శివరంజని డీలక్స్ - ఇషాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,1.20,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05,7.35,10.45	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.25,4.35,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 6.45,10.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,7.40,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,10.40
గలేరియా - పంజాగుట్ట 10.00,2.50,7.05,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40

ఉద్యోగులు వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

● నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి

నిర్మల్ టౌన్, మార్చి 22 : ఆర్టీసీ ఉద్యోగులు వేసవిలో ఎండ తాకిడికి అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి సూచించారు. ఎండ తీవ్రత పెరగడం వల్ల బస్సులలో డ్యూటీ చేస్తున్న డ్రైవర్, కండక్టర్లకు, డిపో కార్యాలయ సిబ్బందికి శుక్రవారం డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కండక్టర్, డ్రైవర్లు వేడిగాలి తగలకుండా చెవులకు, తలకు తెల్లని రుమాల్ (టవల్) ధరించి తమ విధులను నిర్వహించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు దాబాల దగ్గర ఆపకుండా ఇంటి భోజనం తీసుకెళ్లాలని, ఎక్కడ పడితే అక్కడ తిని ఆరోగ్యం పాడుచేసుకోవద్దన్నారు. ఫుడ్ ఇన్ఫెక్షన్ అయి వాంతులు, విరేచనాలకు గురికావద్దని ఆమె సూచించారు. త్వరలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు ఐ. రాజశేఖర్, నవీన్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



నేడే చూడండి

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
PVR ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - ఐజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	డిజిమాల్ - నిజామాబాద్	రాముా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పిపిపి 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాటినీ 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			మౌర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15am	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.20pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.10pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.15pm	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.05pm	సినిమాస్ - బాలానగర్ 10.40pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.10pm	సినిమాస్ - చందానగర్ 2.15pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.00pm	లక్ష్మీనరసింహా - మియాపూర్ 4.50pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 1.10pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.20pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 2.05pm	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30am
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 1.25pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

ఎస్2 - వరంగల్ | డిజిమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | మిరాజ్ ఎ/సి - రాయచూర్

SUPER HIT నేడే చూడండి



DISTRIBUTION BY PVR INOX PICTURES

అందుబాటులో ఉంటా.. అభివృద్ధికి అంకితమవుతా

● బీజేపీ ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి జి.నగేష్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి జి.నగేష్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్

భైంసా, మార్చి 22: సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధికి అంకితమవుతానని బీజేపీ ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి జి.నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగిన ముథోల్ నియోజక వర్గ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో జరిగిన భైంసా మున్సిపల్ ఎన్నికల్లో వ్యక్తిగతంగా కాకుండా బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు ఎంఐఎంకు ఓటేశానని వివరించారు. దీనిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులన్నీ మూడో పర్యాయం మోదీని ప్రధాని చేయడం కోసం, ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో తనను గెలిపించేందుకు కంకణబద్ధులవ్వాలన్నారు. తాను ఎంపీగా గెలిస్తే ముథోల్ నియోజక వర్గ ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, పార్టీ శ్రేణుల సంక్షేమానికి బాధ్యతాయుతతో పాటుపడుతానని వెల్లడించారు.

● కాంగ్రెస్ నాయకులు నోరుపారేసుకుంటే సహించేది లేదు

ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన తనపై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అర్థరహిత ఆరోపణలు, విమర్శలతో నోరు పారేసుకుంటే సహించబోనని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ హెచ్చరించారు. అధికారంలోకి రాలేకపోయాననే అక్కసుతో తనను అప్రతిష్టపాలు చేయాలని చూసిన. ఇష్టరాజ్యంగా మాట్లాడిన ఉరుకోబోనని వెల్లడించారు. రాజకీయ కక్ష్యతో నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుతగిలితే తగు రీతిలో గుణపాఠం నేర్పుతానన్నారు. 100 రోజుల పాలనలో నియోజక వర్గ అభివృద్ధికి రూ.140 కోట్ల నిధులు మంజూరు చేయించుక వచ్చానన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో విర్రవీగే విధానాలను స్థానిక కాంగ్రెస్ నేతలు వదిలి పెడితే శ్రేయస్కరంగా ఉంటుందన్నారు. లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో మరోమారు అవమానాల పాలు కావస్తుందన్నారు. పార్టీ శ్రేణులన్నీ కార్యోన్ముఖులై సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ లోక్‌సభ అభ్యర్థి జి.నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలన్నారు.

100 శాతం పన్నుల వసూలుకు కృషి చేయాలి

● నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్



కల్లూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో



గ్రామంలో క్షేత్రపరిశీలన చేస్తున్న డీపీవో శ్రీనివాస్

కుంటాల, మార్చి, 22 : గ్రామపంచాయతీలలో నిర్ణీత గడువులోగా వందశాతం పన్నుల వసూలుకు సిబ్బంది కృషి చేయాలని నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో ఆయన ఆకస్మికంగా డంపింగ్ యార్డు, వైకుంఠదామం, పార్కు, నర్సరీలను పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా రోజు రోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం విధుల్లో పాల్గొనాలని, ఎండలో విధులు నిర్వహించి ఇబ్బందులు పడకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రంలో విద్యార్థుల హాజరు శాతం, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పోషకాలను క్రమం తప్పకుండా వారికి అందజేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో మురికి కాలువలను ఆయన పరిశీలించారు. ఈయన వెంట కార్యదర్శి భోజన్న, కారోబారి మోహన్ తదితరులు ఉన్నారు.

బ్యాంక్ ఖాతాల స్తంభనను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఆందోళన

● ప్రధానరోడ్డుపై నిరసన ర్యాలీ, ప్రదర్శనలు
● ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత



భైంసాలో ఆందోళనలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



భైంసా ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

భైంసా, మార్చి 22 : ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ పార్టీ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేయడాన్ని నిరసిస్తూ భైంసాలో ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి. భైంసా వ్యవసాయ కమిటీ మాజీ చైర్మెన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు పట్టణ ప్రధానరోడ్డు మార్గంలో నిరసన ర్యాలీ, ప్రదర్శనలు చేపట్టాయి. స్థానిక బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానిమోదీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి సంబంధిత విషయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భైంసా వ్యవసాయ కమిటీ మాజీ చైర్మెన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్ మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని కేంద్రసర్కార్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే రీతిలో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కె రీతిలో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

ఒంటెద్దుపోకడలను అనుసరిస్తూ ఈడీ ద్వారా కేసులు నమోదు చేయిస్తూ గొంతునొక్కెందుకు కుట్రపూరిత విధానాలను అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతి పక్ష పార్టీల ఆర్థిక మూలాల మీద దెబ్బకొట్టి ఎన్నికల్లో లబ్దిపొందేందుకు ఈడీ, ఐటీ శాఖలచే దాడులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేశారని ఆరోపించారు.కాంగ్రెస్‌కు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాఆదరణను చూసి ఓర్వలేక, ఓటమి భయంతో బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేశారని విమర్శించారు. మోదీ సర్కార్ వెంటనే పార్టీ బ్యాంక్ ఖాతాల స్తంభనను తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఇందులో నియోజక వర్గ పరిధిలోని ఏడు మండలాల, భైంసా పట్టణ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సరిహద్దులో నిఘా కట్టుదిట్టం చేయాలి : నిర్మల్ ఎస్పీ

కుంటాల, మార్చి, 22: త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా సరిహద్దు ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శుక్రవారం మండలంలోని సరిహద్దు ప్రాంతమైన దౌనెల్లి చెక్‌పోస్టును ఆమె సందర్శించారు. ఈ సంధ్బంగా సిబ్బందితో ఆమె సరిహద్దు ప్రాంతాల్లో చేపడుతున్నటువంటి తనిఖీ వివరాలు తెలుసుకున్నారు. ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛన సంఘటనలకు తావీయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈమె వెంట ఎస్ఐ రజనీకాంత్, సిబ్బంది ఉన్నారు.



సరిహద్దు చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి షర్మిల

అంగన్‌వాడీ సెంటర్‌లో దొంగలు పడ్డారు



ప్యాకెట్లు చించి కందిపప్పు తీసుకెళ్లిన దొంగలు

ఉట్నూర్, మార్చి 22: మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం సమీపంలో ఉన్న ఆదర్శ అంగన్‌వాడీ పాఠశాలలో గురువారం రాత్రి దొంగలు పడ్డారు. అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టి డబ్బాలలో ఉన్న 50 కేజీల బియ్యంతో పాటు 15కేజీల కందిపప్పును దొంగలించారని అంగన్‌వాడీ టీచర్ రేణుక తెలిపారు.ఇప్పటికి రెండు సార్లు దొంగలు చొరబడి ఇదే విధంగా బియ్యం దొంగలించారని గతంలో కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇది మూడోసారి దొంగలు చొరబడి బియ్యం దొంగలించడం జరిగిందని తెలిపారు.పాటు, గుడ్లు, బాలమృతం లాంటి వాటి పై ప్రభుత్వ ముద్రలు ఉండడం వల్ల వాటిని ముట్టుకోలేదని, కందిపప్పు ప్యాకెట్లలో ఉండడం వల్ల వాటిని చించి పప్పు మాత్రమే తీసుకు వెళ్లారని తెలిపారు. ఈ మేరకు సీడీపీఓకు తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

కౌటా(బి)లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

బోథ్, మార్చి 22: మండలంలోని కౌటా(బి) గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్, జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి, ఎంపీపీ తుల శ్రీనివాస్, కౌటా(బి) గ్రామ నాయకులు డాక్టర్ స్వామి రామ్‌రెడ్డితో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విగ్రహానికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కౌటా(బి) గ్రామానికి చెందిన మహిళలు ఘనంగా స్వాగతించారు. మహిళలు నృత్యాలు చేస్తూ స్వాగతించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశీర్వాదంతో అభివృద్ధి చేస్తా

మండలంలోని కనుగుట్ట గ్రామంలో శుక్రవారం ఉదయం బ్రహ్మ ముహూర్తం సమయాన శబరిమాత ఆశ్రమంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన గావించారు. వేద పండితులు పండరి శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం భక్తులు ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆశ్రమంల ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జాదవ్ బలిరామ్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్థులు శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు.



పెద్దమ్మ తల్లిని దర్శించుకుంటున్న బోథ్ ఎమ్మెల్యే

ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్



రికార్డులు తనిఖీ చేస్తున్న డీడీ దిలీప్‌కుమార్



10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీడీ

ఉట్నూర్, మార్చి 22: ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు మేస్రం గంగారాంతో రికార్డులు పరిశీలించి విద్యార్థుల విద్యా ప్రగతి కొరకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సకాలంలో సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధులను చేసే విధంగా రివిజన్ తరగతులు నిర్వహించాలని సూచించారు. అనంతరం వసతి గృహం నిర్వహణ తీరును హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌మేస్రం తిరుమలతో తెలుసుకున్నారు. పాఠశాలకు అదనపు తరగతి గదులు అవసరమని, అదే విధంగా డార్మెటరీ కావాలని కోరారు. అనంతరం వార్షిక పరీక్షల కోసం లక్కేట్టిపేట, ఏండా ఆశ్రమ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో పాటు స్థానికంగా ఉన్న పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన పరీక్షలలో ఎలాంటి మార్కులు సాధిస్తున్నారని, రాబోయే పరీక్షల కోసం ఎలా సంసిద్ధులు అవుతున్నారని తెలుసుకున్నారు. పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. మెనూ సక్రమంగా పాటిస్తూ విద్యార్థులు పౌష్టిక ఆహారం అందించాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను ఆదేశించారు.

భూ వివాదంలో దంపతులపై దాడి

● బాసర పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

బాసర, మార్చి, 22: నిజామాబాద్‌కు చెందిన భూ మాఫియా తమపై దాడి చేసినట్లు బాసరకు చెందిన జంగం రమేష్- లావణ్య దంపతులు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాసర మండలంలోని తాము కొనుగోలు చేసిన భూమిలో ప్లాట్లు చేస్తే దౌర్జన్యంగా వచ్చి తమపై దాడి చేయడమే కాకుండా హద్దులు తీసేశారని వారు ఆరోపించారు. ప్రశ్నించినందుకు తమపై దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టారని విలపించారు. ఈ ఘటనపై బాసర ఎస్ఐ గణేష్‌ని సంప్రదించగా ఫిర్యాదు అందిందని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోతుల పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



కోతులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్లు

భైంసా రూరల్, మార్చి 22 : జంతుశాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సందర్భంగా గురువారం కోతుల పునరావాస కేంద్రాన్ని భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకర్, రాజు, క్రాంతి కుమార్‌లు వానరులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయు విధానం, కోతుల పట్టే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

'రోడ్ల నాణ్యత పరిశీలించి నిధులను విడుదల చేయండి'

కుభీర్ మార్చి 22 : మండల కేంద్రం కుభీర్‌లో ఇటీవల మూడు నెలల కిందట వేసి సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించి నిధులను విడుదల చేయాలని సోషల్ జస్టీస్ ఫర్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల ఛైర్మన్ సాప పండరి శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్‌కు వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్డు నాణ్యత, వాడిన ముడి పదార్థం ఎన్ని ఇంచులు వేశారనే దానిపై క్వాలిటి కంట్రోల్ మిషన్‌ను రప్పించి, పరీక్షించి ఆ తర్వాతనే నిధులు విడుదల చేయాలని కోరారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ రాయమనడం సరికాదు : ఎస్టీయూ

నిర్మల్ కల్చరల్, మార్చి 22 : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను బీఈడీ, డీఈడీ అభ్యర్థులతో కలిసి అదే సిలబస్‌తో టెట్ పరీక్ష రాయమనడం సరికాదని నిర్మల్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు ఎస్. భూమన్న యాదవ్ అన్నారు. శుక్రవారం సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రశ్నాపత్రం రూపొందించి నిర్వహించాలన్నారు. బీఈడీ, డీఈడీ చేసిన ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులతో కలిసి టెట్ రాస్తే క్వాలిఫై కారన్నారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున మార్చి 27లోగా మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. 50 ఏళ్లకు పైబడిన లేదా 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ అర్హత నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి జే. లక్ష్మణ్, తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కుభీర్ మార్చి 22 : సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా పోషకహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివసాయి ఆలయ ప్రాంగణంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నారులు చిరుదాన్యాలను ఆహారంగా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులు, బాలింతలు తప్పకుండా పౌష్టికహారం తీసుకునేలా దృష్టి సారించేలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పోషక ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిప్ప అరుణ, విజయ, యశోద, గాయత్రి, గర్భిణులు, బాలింతలు, మహిళలు తదితరులున్నారు.

ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 22: అర్హులైన ప్రతిఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ సుశీల్‌బర్డ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో ఓటరు నమోదు, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎన్‌వైకే కోఆర్డినేటర్ సుశీలబర్డ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేలా ఎన్నికల సంఘం సూచనల మేరకు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకోవడమే కాకుండా మే 13న తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జాకీర్‌హుస్సేన్, అధ్యాపకులు ప్రతాప్, అశోక్ తదితరులున్నారు.

ఆదిలాబాద్ పట్టణంలో ఫ్లాగ్‌మార్చ్


మావల, మార్చి 22 : నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా పోలీసులతో పాటు కేంద్ర బృందాలు అండగా ఉంటాయని భరోసా ప్రజలకు కల్పిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీ, రాంనగర్ ప్రాంతాలలో డీస్పీ ఎల్ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సీఆర్పీఎఫ్ సిబ్బంది, జిల్లా పోలీసులు , రూరల్ సీఐ ఫణీందర్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్, ఎస్సైలు వి.విష్ణువర్ధన్, ఎం.డి.ముజాహిద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

తలమడుగు, మార్చి 22: మండలంలోని మారుమూల కొండపైన ఉండే ఆన్‌లైన్ నెట్‌వర్క్ సౌకర్యం లేని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని రత్నాపూర్, కోసాయి, పల్సి(బి) తండా, తదితర గిరిజన గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కొన్ని గిరిజన గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ నెట్‌వర్క్, సిగ్నల్స్ సక్రమంగా రావడం లేదని తెలియడంతో ఆ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిగ్నల్స్ వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు.అదే విధంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం మంచినీటి వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు.అనంతరం బీఎల్ఓ సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట సీనియర్ అధికారి, అజీమ్, రెవెన్యూ సిబ్బంది బీఎల్ఓలు తదితరులున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

ఉట్నూర్, మార్చి 22: ఉట్నూర్ మండల కేంద్రంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రైవర్లు, కండక్టర్లకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు డిపో టిఐటు జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ పోశెట్టి, ఉద్యోగులు మూర్తి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇంకెప్పుడు ?

- అసంతృప్తిలో పదవులు దక్కని కాంగ్రెస్ సీనియర్లు
- ఏళ్ల నుంచి పనిచేస్తున్నా దక్కని గుర్తింపు
- సీఎంపైనే ఆశలంటున్న కేడర్
- నామినేటెడ్ పదవులపై శ్రీహరిరావు వర్గీయుల ఆశలు
- బీ.సీ నేతల నారాజ్ !

నిర్మల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకునికి, సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కక పోవడంతో ఆ పార్టీ కేడర్‌లో నిరాశ నెలకొందని అంటున్నారు. గత పదేళ్ల నుంచి ఎలాంటి పదవులకు నోచుకోకుండా అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల ఒత్తిళ్లకు, బెదిరింపులకు గురయ్యామని తాము అన్నిరకాలుగా అణిచివేయబడ్డామంటూ సీనియర్ నేతలు వాపోతున్నారు. ఒత్తిళ్లకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ, పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ వచ్చామని పేర్కొంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశామని వారు వివరిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం పార్టీ కోసం పనిచేసిన వారందరికి తప్పనిసరిగా గుర్తింపునిస్తామంటూ ఇచ్చిన హామీపై వారంతా భరోసా పెట్టుకున్నారు. నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందినప్పటికీ ఇక్కడి కేడర్‌కు మాత్రం వారంతా అందుబాటులో ఉంటూ పార్టీని ముందుకు నడిపే ప్రయత్నం చేస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెడ్మ బొజ్జు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో అక్కడి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ పెద్ద అండ దొరికినట్లయ్యింది. నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండడం ఇక్కడి కాంగ్రెస్ కేడర్‌కు సవాలుగా మారుతోంది. తమ నియోజకవర్గానికి చెందిన ఏ ఒక్క నాయకునికైనా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కితే తాము అక్కడి ఎమ్మెల్యేలకు సమాంతరంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని వారంతా పేర్కొంటున్నారు. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్‌లకు ఈ సారి ఎలాగైనా నామినేటెడ్ పదవి దక్కవచ్చన్న ఊహాగానాలు కొనసాగాయి. అలాగే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పార్టీ అగ్రనాయకులు సైతం ఓటమి చెందిన అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత కల్పించి వారికి న్యాయం చేస్తామని అలాగే వారి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తామంటూ వెల్లడించారు. దీంతో పాటు దీర్ఘకాలం నుంచి పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు సైతం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతనిస్తామంటూ ప్రకటించారు. అయితే ఇక్కడ దీర్ఘకాలం నుంచి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సేవాదల్ మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత ప్రచార కమిటీ కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ నామినేటెడ్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఎంతోమంది నాయకులు పార్టీ మారిప్పటికీ తాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకునిగా కొనసాగుతున్నానని పార్టీ అధికారంలోకి రాగానే తనకు తప్పనిసరిగా పదవి దక్కవచ్చని ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఈయనతో పాటు సారంగాపూర్ మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దశరథ రాజేశ్వర్, ముథోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నా యకులు ఆనంద్‌రావు పటేల్, నిర్మల్ మాజీ ఎంపీపీ సాధ సుదర్శన్, సారంగాపూర్ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు నామినేటెడ్ పదవులను ఆశించారు. వీరికి తోడుగా పార్టీలో సీనియర్ నేతగా గుర్తింపు పొందిన న్యాయవాది ఆలూరి మల్లారెడ్డికి సైతం ఈ సారి నామినేటెడ్ పదవి తనకు దక్కవచ్చని భావించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం దాదా పు 30కి పైగా నామినేటెడ్ పదవులను భర్తీ చేసినప్పటికీ ఆ జాబితాలో జిల్లాకు చెందిన ఏ ఒక్క నేతకు కూడా పదవి దక్కక పోవడం పట్ల ఇక్కడి కాంగ్రెస్ శ్రేణులు తీవ్రనిరాశకు గురయ్యారు. భవిష్యత్‌లోనైనా జిల్లాకు చెందిన సీనియర్ నాయకులకు అధిష్ఠానం గుర్తింపునిచ్చి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని వారంతా కోరుతున్నారు.

శ్రీహరిరావు వర్గీయుల ఆశలు

జిల్లా కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావుకు ఈసారి ఎలాగైనా నామినేటెడ్ పదవి దక్కవచ్చని ఆ పార్టీ కేడర్‌తో పాటు ఆయన వర్గీయులు ఆశించారు. నిర్మల్ నియోజకవర్గంలో ఉద్దండ నేతలైనా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రస్తుత బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలపై కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన శ్రీహరిరావు ఆ పార్టీ శ్రేణులకు ధైర్యానిచ్చి అండగా నిలిచారు. పార్టీ అధికారంలోకి రాగానే ఆయన నిర్మల్ నియోజకవర్గంలో కీలక పాత్ర పోషిస్తూ పార్టీని బలోపేతం చేసే పనిలో సీరియస్‌గా నిమగ్నమయ్యారు. బీఆర్ఎస్, బీజేపీలలోని అసంతృప్తి కేడర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ ఆయన వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే శ్రీహరిరావుకు ఏదైనా ప్రభుత్వ పరంగా కీలక పదవి దక్కితే పార్టీ మరింత బలోపేతం అవుతుందంటూ ఆ కేడర్ ఆశించారు. జిల్లా కేంద్రమైన నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు ఆయన పాత్ర కీలకమంటూ స్వయంగా సీనియర్లు సైతం అంగీకరిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సైతం మొన్నటి ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థులందరూ వారి నియోజకవర్గాల్లో తమ ప్రతినిధులుగా కొనసాగుతారని, వారిని కీలకం చేస్తామంటూ ప్రకటించారు. దీంతో నిర్మల్, ముథోల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన శ్రీహరిరావు, నారాయణరావు పటేల్‌లు పదవులపై మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న కారణంగా కాంగ్రెస్ తరపున అధికారిక పదవులతో నాయకులు ఉన్నట్లయితే ధీటుగా పార్టీని ముందుకు తీసుకుపోవచ్చన్న అభిప్రాయాలు ఆ పార్టీ శ్రేణుల్లో ఉన్నాయి. కనీసం డీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీహరిరావుకైనా ఈసారి ఏదైనా నామినేటెడ్ పదవిని అప్పజెప్పినట్లయితే రాబోయే లోక్‌సభ ఎన్నికల వరకు పార్టీని మరింత పటిష్టం చేసే అవకాశాలు ఉండేవని పలువురు పేర్కొంటున్నారు. ఈయనతో పాటు ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్‌కు కూడా ఏదైనా నామినేటెడ్ పదవిని ఇవ్వాలన్న డిమాండ్ తీవ్రమవుతోంది.

నారాజ్‌లో బీ.సీ నేతలు

కాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదవుల పరంగా పార్టీకి చెందిన బీసీ నేతలకు సముచితస్థానం లభిస్తుందని ఆశించారు. అయితే వీరంతా నామినేటెడ్ పదవులపై గత రెండు నెలల నుంచి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏళ్ల నుంచి తాము పార్టీలో కొనసాగుతూ అనేక త్యాగాలకు పాల్పడ్డామని అలాగే ఎంతో శ్రమించి అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్రకులాల నేతల అణిచివేతలకు గురయ్యామని వారు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశించారు. సుదీర్ఘకాలం నుంచి పార్టీ సేవాదల్ నేతగా ప్రస్తుతం రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న బీసీ నేత ఎంబడి రాజేశ్వర్, సారంగాపూర్ మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దశరథ రాజేశ్వర్‌లతో పాటు తదితరులు ఈ సారి తమకు ఏదైనా నామినేటెడ్ పదవి దక్కవచ్చన్న ధీమాలో ఉన్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల జాబితాలో వీరికి చోటు దక్కకపోవడంతో పార్టీకి చెందిన బీసి వర్గాలు బాహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్‌లోనైనా పార్టీ పరంగా బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పించాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బీసీలకు పదవుల్లో సముచిత గౌరవం కల్పించనట్లయితే బీసీ వర్గాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకతను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయని ఆ వర్గానికి చెందిన నేతలు అభిప్రాయపడుతున్నారు.

వైభవోపేతంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



సుదర్శన నారసింహ హోమము నిర్వహిస్తున్న వేద పండితులు

భైంసా, మార్చి 22 : పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో సోమవారం నుంచి ప్రారంభమైన శ్రీవారి 18 వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. వేడుకలలో బాగంగా శుక్రవారం ఉదయం మూలమంత్రహవనం, సుదర్శన నారసింహ హోమము, నిత్యపూర్ణహుతి, బలిహరణాదులు, నివేదన, మంగళశాసనం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. సాయంత్ర నిర్వహించిన సామూహిక లక్ష్మీ కుంకుమార్చన కార్యక్రమానికి పట్టణ పరిధిలోని మహిళలే కాకుండా సమీప గ్రామాల నుంచి మహిళా భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. గురువారం రాత్రి 10 గంటలకు ఉత్సవమూర్తులకు నిర్వహించిన తిరువీధి ఉత్సవం వేడుకగా కొనసాగింది. పల్లకిలో ఉత్సవమూర్తులను పద్మావతీ కాలనీ పరిధిలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కోలాటాలు వేస్తూ, భక్తులు గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ వన్నె తెచ్చారు. శనివారం నిర్వహించే కార్యక్రమాలతో 18వ వార్షికోత్సవ శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న డబ్బు పట్టివేత



లక్ష్మణచాందలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ నవీన్‌కుమార్

లక్ష్మణచాంద, మార్చి 22 : నిబంధనలకు విరుద్ధంగా తీసుకెళ్తున్న డబ్బును పట్టుకున్నట్లు సీఐ నవీన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఎన్నికల కోడ్ నేపథ్యంలో లక్ష్మణచాంద గ్రామం నుంచి చామన్‌పెల్లి గ్రామం వెళ్లే మార్గంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సుదర్శన్ అనే వ్యక్తి వద్ద నుండి ఎలాంటి ఆధారాలు లేని రూ. 1,10,000లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50,000లకు మించి నగదును కలిగి ఉండకూడదన్నారు. కావునా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బును కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ కమిటీ ముందు డిపాజిట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సల్లా శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కుభీర్ మార్చి 22 : మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు అన్నారు. శుక్రవారం సొనారి, అంతర్ని, గ్రామాల్లోని పారిశుధ్య పనులను పరిశీలించారు. జీపీల వారిగా ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు ఎండకుండ గ్రీన్‌మ్యాట్ ఏర్పాటు చేయాలని సూచించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్టిలను శుభ్రపరిచి ప్రతి రోజు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



కౌన్సిలర్లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీహరిరావు

కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో పెద్ద ఎత్తున చేరికలు

- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

నిర్మల్ కల్చరల్, మార్చి 22 : కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో సీఎం రేవంత్‌రెడ్డిపై నమ్మకంతో పెద్దఎత్తున పలు పార్టీలను వీడీ కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరుతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లు నెల్లూరు పోశెట్టి, తారకవాణి రఘువీర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి శ్రీహరి రావు పార్టీలోకి హ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ పాలనతో విసిగిపోయిన ఆ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేంతవరకు నాయకులు, కార్యకర్తలు నిర్విరామ కృషి చేయాలన్నారు. నాయకులు అయ్యన్నగారి పోశెట్టి, వెంగ్వాపేట్ మాజీ సర్పంచ్ రమేష్, కొట్టె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి



కల్లూరు పాలశీతలీకరణ కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్‌రావుతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

కుంటాల, మార్చి, 22 : నాణ్యతా ప్రమాణాలతో భవనాల నిర్మాణం పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్లూర్ గ్రామంలో రూర్బన్ నిధులతో నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రూ. 40 లక్షల వ్యయంతో 2 వేల లీటర్ల సామర్థ్యంతో కుంటాల, నర్సాపూర్, లోకేశ్వరం మండలాల రైతుల పాలను సేకరించేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం అంబకంటి గ్రామంలో హైమాస్ లైట్లు, అంబకంటి తాండాలో నర్సరీ, వైకుంటదామాన్ని పరిశీలించారు. . ఈయన వెంట ఎంపీపీ అప్పగజ్జారాం యాదవ్, ఎంపీడీవో రహీం, పీఆర్‌డీఈ సురేష్, ఏఈ రఘువంశీ, ఏపీవో నవీన్, ఏపీఎం అశోక్, ఉమ్మడి జిల్లా విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ మధుసుదన్, భైంసా డైయిరీ మేనేజర్ ద్రసునాయక్, బీఎంసీ గజ్జారాం, సూపర్‌వైజర్ రమేష్, డీఆర్‌డీవో ఏఓ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



దిలావర్‌పూర్, మార్చి 22 : గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మని ఇవ్వవచ్చని సీడీపీవో నాగమణి అన్నారు. శుక్ర వారం మండలంలోని కాల్వలో జరిగిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. మహిళలు రక్తహీనత నుంచి కాపాడుకోవాలంటే ఆకుకూరలు, కూరగాయలు విరివిగా వాడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సరిత, మహిళలు పాల్గొన్నారు.

విధులపై కనీస అవగాహన లేకుంటే ఎలా ?



విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న కలెక్టర్

లోకేశ్వరంలో అంగన్‌వాడి సిబ్బందిని ప్రశ్నించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

లోకేశ్వరం, మార్చి 22 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే ఒక్కొక్క విద్యార్థికి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రతీరోజు ఎంత ఖర్చు చేస్తుందో తెలుసా అని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ లోకేశ్వరంలో అంగన్‌వాడీ సిబ్బందిని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు అంగన్‌వాడీ సీడీపీవోతో పాటు సిబ్బంది సైతం సమాధానం చెప్పకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ విధులపై కనీస అవగాహన లేకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన లోకేశ్వరం మండలంలోని సుడిగాలి పర్యటన చేసి అంతర్ జిల్లా చెక్ పోస్ట్, పోలింగ్ బూత్‌లు, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.

వివరాలు సక్రమంగా నమోదు చేయకుంటే చర్యలు

ముందుగా లోకేశ్వరం మండల కేంద్రంలో గల అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించగా కేవలం ఎనిమిది మంది విద్యార్థులు హాజరైనట్లు హాజరు పట్టికలో నమోదు చేసి ఉంది. గురువారం ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రశ్నించగా 12 మంది విద్యార్థులు హాజరయ్యారని సిబ్బంది తెలిపారు. నిన్నటికి ఈరోజుకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు ఎందుకయ్యారని వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా అని ప్రశ్నించగా నిన్న హాజరైన విద్యార్థుల ఫోటో ఉందని సిబ్బంది చెప్పడంతో ఫోటోలు చూపించాలన్నారు. వెంటనే ఆ కేంద్రం అంగన్‌వాడీ కార్యకర్త తన మొబైల్ ఫోన్‌లో ఉన్న ఫోటోను చూపించగా కలెక్టర్ పరిశీలించి తొమ్మిది మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు ఫోటోలో స్పష్టంగా కనిపిస్తుందని ఇలా తప్పుడు వివరాలు ఎందుకు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రతపై ఆగ్రహం

లోకేశ్వరం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పోలింగ్‌బూత్‌ను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గమనించి ఎన్ని రోజులకు ఒకసారి పరిసరాలను శుభ్రం చేస్తారని సిబ్బందిని ప్రశ్నించారు. గత మూడు రోజుల క్రితమే పరిసరాలను శుభ్రం చేశామని సిబ్బంది తెలపడంతో రెండు నెలల క్రితం నిర్వహించిన గణతంత్ర వేడుకల సమయంలో ఏర్పాటు చేసిన జెండాలు చెదలు పట్టి ఉన్నాయని, మూడు రోజుల క్రితం శుభ్రం చేస్తే ఇవి ఇలా ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఫోన్‌లో ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.

మొక్కుబడిగా తనిఖీలను చేపట్టవద్దు

అనంతరం పంచగుడి వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను సందర్శించి వాహనాల తనిఖీలను మొక్కుబడిగా చేపట్టవద్దని సిబ్బందికి సూచించారు. చెక్‌పోస్ట్‌లోని సిబ్బంది ఎల్లవేళలా అలర్ట్‌గా ఉండాలని, ఎన్నికలు సజావుగా ముగిసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి ధరణిలో భూ సమస్యలు పరిష్కారానికి చేప ట్టిన చర్యలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పరిసరాలను పరిశీలించి ఆరు గ్యారంటీ పథకాలు అమలుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పక్కనే గల హరితహారం పరిశీలించారు. ఆయనతో పాటు భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ మోతిరాం, ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

31లోగా వంద శాతం పన్నులు వసూలు చేయాలి

నిర్మల్ కల్చరల్ : ఈ నెల 31లోగా పన్నులు వంద శాతం వసూలు చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 83 శాతం పన్నులు వసూలైనట్లు చెప్పారు. పంచా యతీ కార్యదర్శులు ఉదయం 8 గంటల లోపు గ్రామాల్లో పన్ను వసూలు ప్రారంభించాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలను సందర్శించాలన్నారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బోర్ వెల్స్ మరమ్మతు చేయించాలని, చలివేంద్రాల ఏర్పాటు తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు వేగంగా పూర్తికి ఆదేశించారు. ప్రపంచ నీటి దినోత్సవ పోస్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సందీప్, తహసీల్దార్లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చించోలి(బి) ఎక్స్ రోడ్ వద్ద నిర్మల్ - ఆదిలాబాద్ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆర్‌డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో రామకృష్ణలు ఉన్నారు.

అంతర్‌రాష్ట్ర రహదారిపై ఎస్పీ తనిఖీ

బాసర, మార్చి, 22 : మహారాష్ట్ర - తెలంగాణ సరిహద్దుల్లో అంతరాష్ట్ర రహదారిపై బాసర మండలం బిద్రెల్లి సమీపాన జిల్లా ఎస్పీ జానకి షర్మిల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్ర సరిహద్దుల్లో నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఎస్పీ వెంట భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్ఐ గణేష్, తదితరులు ఉన్నారు.



బాసర మండలం మహారాష్ట్ర సరిహద్దులో రహదారిపై పోలీసు తనిఖీలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల

బాధితులకు మొబైల్ ఫోన్ల అందజేత

నిర్మల్ కల్చరల్ : సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా స్వాధీనం చేసుకున్న 103 మొబైల్ ఫోన్లను శుక్రవారం ఎస్పీ జానకి షర్మిల జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 651 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన పోలీసు అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామన్నారు. డీఎస్పీ గంగారెడ్డి, సీఐ గోపినాథ్, ప్రవీణ్ కుమార్, ఆర్ఐ శైలేందర్, రవి కుమార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎల్లమ్మ తల్లి ప్రధాన పూజారి గుండెపోటుతో మృతి



సక్కారామ్ పంతులు (ఫైల్)

దిలావర్‌పూర్, మార్చి 22 : మండల కేంద్రంలోని పురాతనమైన ఎల్లమ్మతల్లి క్షేత్రం ప్రధాన పూజారి సక్కారామ్ శర్మ పంతులు గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం సక్కారామ్ పంతులు ఇంట్లో ఉండగానే గుండె పోటు రాగా కుటుంబ సభ్యులు వెంటనే నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా సర్కారామ్ పంతులు జిల్లాలో చాలా మందికి సుపరిచితులు, సక్కారామ్ పంతులు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

బెల్ట్ షాపులపై దాడి

రూ.30 వేల లిక్కర్ స్వాధీనం



దిమ్మదుర్తిలో పట్టుకున్న లిక్కర్‌ను చూపుతున్న ఎస్సై సందీప్, సిబ్బంది

మామడ, మార్చి 22 : మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో శుక్రవారం మామడ ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున బెల్ట్ షాపుపై దాడి నిర్వహించారు. రూ. 30 వేల లిక్కర్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో గుడుంబా ఇల్లీగల్ లిక్కర్ అమ్మిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ ఏ సమస్య వచ్చిన 100 నెంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై గంగారాం, కానిస్టేబుల్ దయాకర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వేలంలో ఇసుకను దక్కించుకున్న చాక్‌పల్లివాసి



అర్లి(కె) గ్రామపంచాయతీలో ఇసుక వేలం పాట

నర్సాపూర్(జి), మార్చి 22 : మండలంలోని అర్లి(కె) గ్రామంలో ఇసుక వేలం పాట శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. చాక్‌పల్లి గ్రామానికి చెందిన యండీ మాజీద్ 36000 ముప్పై ఆరువేలకు ఇసుకను దక్కించుకున్నట్లు తహసీల్దార్ సోమ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గిర్దావర్ మౌర్య సుమలత, వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి శైలజ సిబ్బంది పాల్గొన్నారు.